# హరితహారం సృష్టికర్త సీఎం కేసీఆర్

- ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
- రాష్ట్రంలో మరో పామాయిల్ హరితహారం రాబోతున్నది
- ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్
- దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా 'హరితోత్సవం'
- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు


ఇందల్వాయిలోని సెంట్రల్ నర్సరీని పరిశీలిస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్


జిల్లాకేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో మొక్కలు నాటుతున్న పోలీస్ అధికారులు,సిబ్బంది


ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే షకీల్


సిరికొండ పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న ఎస్సై నర్సింహులు, సిబ్బంది

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూన్ 19: హరితహారం సృష్టికర్త సీఎం కేసీఆర్ అని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మొక్కలు నాటి నీరు పోశారు. సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టడం ద్వారా చేకూరిన ప్రయోజనాలను వివరించారు.

ఇందల్వాయి మండలకేంద్రంలోని సెంట్రల్ నర్సరీలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్‌తో కలిసి మొక్కలు నాటారు. అడవుల విస్తీర్ణ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్ తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో గ్రామాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటారని, 14,864 నర్సరీలను ఏర్పాటు చేశారని తెలిపారు. 19,472 పల్లెప్రకృతి వనాల ఏర్పాటు, 2,011 బృహత్ ప్రకృతివనాల ఏర్పాటు.. ఇదంతా హరితహారంతో సాధ్యమైందని అన్నారు.

**అర్బన్ పార్కులో మొక్కలు నాటిన జీవన్‌రెడ్డి**

మాక్లూర్ మండలంలోని చిన్నాపూర్ అడవి మామిడిపల్లి సమీపంలోని ఆర్మూర్ అర్బన్ పార్కులో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మొక్కలు నాటారు. 9వ విడుత హరితహారాన్ని సక్సెస్ చేద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎంపీపీ మాస్త ప్రభాకర్, వైస్‌చైర్మన్ సుక్కి సుధాకర్, టీఎన్‌జీవో అధ్యక్షుడు అలుక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**పట్టణాలు, పల్లెల్లో పచ్చదనం: ఎమ్మెల్యే షకీల్**

'హరితహారం' కార్యక్రమంతో బోధన్ పట్టణంతో పాటు గ్రామాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయని బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అన్నారు. బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లోని 3వ వార్డులో మున్సిపల్‌శాఖ, అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హరితోత్సవం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ వార్డులోని ఖాళీ స్థలంలో మున్సిపల్ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్, డీఈఈ లింగంపల్లి శివానందం, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఎహెతెషాం, బోధన్ ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, వార్డు కౌన్సిలర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొత్తపల్లి రాధాకృష్ణ, కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలో బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అమేర్ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. డీపీవో జయసుధ, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ రజితా యాదవ్, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేరడి శ్రీరామ్, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో గోపాల కృష్ణ, రూరల్ సీఐ శ్రీనివాస రాజు, ఎస్సై పాండే రావు తదితరులు పాల్గొన్నారు.

**సంపద వనాన్ని ప్రారంభించిన కలెక్టర్**

మెండోరా మండలంలోని పోచంపాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సంపద వనాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ప్రారంభించారు. సంపద వనంలో వివిధ రకాల మొక్కలను నాటారు. అంతకుముందు పోచంపాడ్‌కు చేరుకోగానే తెలంగాణ రాష్ట్ర బాలికల సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలను అందజేశారు. సంపద వనంలో మొక్కలను నాటుతూ గ్రామాలకు వెళ్లిన తర్వాత మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. మెండోరా మండలంలోని పంచాయతీ సెక్రటరీలు పూలమాలలు, శాలువాలతో కలెక్టర్‌ను సన్మానించారు. డీసీసీ సింహాచలం, డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్‌రెడ్డి, ఎంపీపీ బూరుకల సుకన్యా కమలాకర్, జడ్పీటీసీ తలారి గంగాధర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ నవీన్‌గౌడ్, సర్పంచ్ మిస్బా, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ మండలం దోన్‌పాల్ గ్రామంలో నిర్వహించిన హరితోత్సవంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పాల్గొన్నారు. అంతకు ముందు దోన్‌పాల్ శివారులోని అటవీప్రాంతంలో డీఎఫ్‌వో వికాస్‌మీనాతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో భవానిశంకర్, డీసీవో సింహాచలం, డీఎల్‌పీవో శ్రీనివాస్, ఎఫ్ఆర్‌వో రవీందర్, తహసీల్దార్ బావయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ శివలింగు శ్రీనివాస్, జడ్పీటీసీ బద్దం రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పర్సదేవన్న, సర్పంచ్ దేవన్న, ఎంపీటీసీ కళావతి, ముత్యాల లక్ష్మణ్, పర్స గంగన్న, లింగన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీయూలోని న్యూ క్యాంటీన్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి.. పరీక్షల నియంత్రణ అధికారిణి ప్రొఫెసర్ అరుణ, ప్రిన్సిపాల్ ఆరతితో కలిసి మొక్కను నాటారు.


సారంగపూర్ అర్బన్ పార్కులో మొక్క నాటుతున్న మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్లు


గోవింద్‌పల్లిలో మొక్క నాటుతున్న జడ్పీటీసీ జగన్, ఎంపీపీ నల్ల సారిక


దోన్‌పాల్‌లో మొక్కను నాటి నీటిని పోస్తున్న కలెక్టర్ హన్మంతు


పాకాలలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది


రుద్రూర్‌లో మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు


కోటగిరిలో మొక్క నాటుతున్న సర్పంచ్ పత్తి లక్ష్మణ్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి


కమ్మర్‌పల్లి మండలంలో నర్సాపూర్‌లో..


ముప్కాల్‌లో మొక్క నాటుతున్న ఎంపీపీ సామ పద్మా వెంకట్ రెడ్డి, అధికారులు, నాయకులు


డొంకేశ్వర్‌లో మొక్కలు నాటుతున్న ఎంపీపీ సంతోష్


అయిలాపూర్ కళాశాలలో ..


బోధన్ మండలం అమ్దాపూర్‌లో..


కోటగిరిలో మొక్క నాటుతున్న సర్పంచ్ పత్తి లక్ష్మణ్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి


బాల్కొండలో మొక్క నాటుతున్న ఎస్సై గోపీ


ఏర్గట్లలో ..